
# తర్వాత కథ వెండితెరపై చూడకండి!

—ఈశ్వర్.



మద్రాసు ఎళ్ళే మెయిల్ అరుగంటలు లేటనగానే 'అమె, ఎవరు' నైట్‌షో చూచి అప్పుడే స్టేషన్‌కు చేరుకున్న, బి ఎ రావు నాలుగో నెంబరు ప్లాట్ ఫారంనా 'లేడీస్ ఓన్లీ' అని రాసున్న ఓసిమెంట్ బల్లమీద నెమ్మదిగా నడుం వాల్చాడు. వెంటనే 'షాక్' కొట్టినట్లు పర్సు జ్ఞాపకం వస్తే. ఫాంటు జేబు ఒకసారి తడుముకుని. కాస్సేపు గొణుకున్నాడు

వెధవవి... సినిమాల్లో వేషాలకని ఇంట్లో చెప్పకుండా వెక్కినేటప్పుడే ఈ మెయిల్ లేట వాలి...ఆ... అయినా... ఈ టైమ్‌లో మావవరం "వాళ్ళు ఎక్కడ తగల్తారో లే"

ఎదురు మరోసారి గట్టిగా తడుముకొని కళ్ళు మూసుకున్నాడు "మెయిల్ హడావుడికి తనకెలాగూ మెలుకువ వస్తుంది" అనుకుంటూ

[బి ఎ రావు అంటే బి. అప్పారావు. అది తనలాంటి కళాకారుడికి తగిన పేరు కాదనుకొని కొన్నాళ్ళు బి ఎ. రావుగానూ, ఆ తర్వాత రావు బి ఎ గానూ చెప్పుకోసాగాడు. అప్పటికే స్కూల్ ఫైనలు రెండుసార్లు డింకీ కొట్టిన అతనికిరావు బి ఎ. అని అనిపించుకోవడం కాస్త ఇబ్బందే అనిపించింది. తర్వాత తర్వాత తీవ్రంగా ఆలోచించి ఒక సుప్రభాతాన తమిళనాడులో పేరుపొందిన హీరో యమ్ జి ఆర్. పేరులా తనపేరు 'బి. ఎ ఆర్' అన్నాడు. ఆ తర్వాత కొంచెం తేరుకొనేటప్పటికే మిత్రులందరూ అతన్ని 'బార్...బార్ ..' అని పిలవసాగారు. (సారీ... తనను గురించి ఏమి చెప్పుకోకుండా ..నిద్రపోతున్నాడుకాబట్టి మధ్యలో నేను కలగజేసుకొని.ఏదో నాలుగుముక్కలు చెపాల్సివచ్చింది.క్షమించండి... మరి నేను సెలవు తీసుకొంటున్నాను.)]

గురక ప్రారంభించిన కాస్సేపటికే అపరిచితుడెవరో వచ్చి భుజం తట్టినట్లయింది.

"ఎవరు సార్ మీరు" చికాగ్గా అడిగాడు 'బార్'.

"ఎవరైతేనేం నాయనా...నీ శ్రేయోభిలాషిని .

"నా శ్రేయోభిలాషి అయితే.. ఇలా...నిద్ర చెడగొట్టడం."

"అమ్మమ్మమ్మ...అలాక్కాదు.. నిన్ను, నీ డబ్బును కాపాడాలనే నా ఉద్దేశ్యం."

"ఎలా కాపాడతారు?"

"నువ్వు మత్తులో పడకుండా...ఓ కథ చెబుతాను."

"అలాగా.. సారీ సార్.. ఏదో తప్పుగా అనుకొన్నాను...చెప్పండి సరి '

ఆగంతకుడు కథ చెప్పసాగాడు.

కథ అనగా అనగా అనగా ఒక వూళ్ళో ఒక నటనారావు వున్నాడు. అతను పదహారేళ్ళ వయసులోనే చదువుకు ఎగనామం పెడుతూ...ఎలాగోలా... నాటకంలో వేషం వేయాలనే పట్టుదలతో ఒక నాటకం కంపెనీలో చేరి - ప్రస్తుతానికి తెరవేసే ఉద్యోగం సంపాయించాడు

ఆవేళ పాపం... 'గుళ్ళో పెళ్ళి' నాటకానికి 'స్టేజి' పైనే ఒకప్రక్కగా నిలబడి తెరవేయడానికి సిద్ధంగావున్నాడు।

నాటకంలో ఒక సంభాషణ అయినతర్వాత ప్రేయసీప్రియులు దగ్గరగావచ్చి ఒకరినొకరు చూసుకుని కౌగలించుకుంటూ వుండగా, తెరవేయమని నటనారావుకు పురమాయింపు అయింది.

మిగతావాళ్ళు తర్వాత 'సీను'కు ఎవరెవరి పనుల్లో వాళ్ళున్నారు.

ప్రేయసీప్రియుల సంభాషణ అయింది.

ఒకరినొకరు ప్రేమగా చూసుకుంటూ 'ప్రియా' అనుకుంటూ దగ్గరకు వచ్చారు. నటనారావుకు ఆ దృశ్యం మనోహరమనిపించింది. తెరవేయాలన్న సంగతే మరచిపోయి అలా... వాళ్ళనే చూడసాగాడు. వాళ్ళు కౌగలించుకున్నారు .. కథానాయిక నిట్టూర్పులు విడుస్తూ - తెరపడడాన్ని ఎదురుచూస్తూవుంది।

ఏదీ .. ఇంకా తెరపడంలేదు. కథానాయకుడికి పూరుకొబుద్ధి వేయడంలేదు. 'ప్రియా' అని మళ్ళీ మళ్ళీ అంటూ '. నాయికతో శృంగారరసాన్ని మరింత శృంగారంగా అభినయించసాగాడు.

రపీమని నటనారావు నెత్తిమీద ఒక మొట్టికాయ పడటం . తర్వాత అతనిద్వారా తెరపడటమూ ఒకేసారి జరిగాయి.

నటనారావు ఉద్యోగం - తెరమనిషి దగ్గర నుండి టిక్కెట్లు చింపడం, తబలా వాయించడం.. ఆ తర్వాత "ప్రాంప్టర్" రాంక్‌లోకి మారడం. ఆ తర్వాత ఓ (అ) శుభముహూర్తాన వేషం కట్టడం జరిగింది.

నాటకం అయ్యాక నటనారావును అందరు తిట్టసాగారు. నీకు నటన పనికిరాదని, ఎందుక్కా ఇంట్లోనే కూర్చుని తబలా వాయించడం ఇంకా "ప్రాక్టీస్" చేసుకోమని కొందరు, ఏదైనా దుకాణంలో గుమస్తాగా చేరి ఇప్పటినుంచైనా పనిచేస్తే, ముసలి వాడయ్యేటప్పటికి కనీసం నూటయాభై రూపాయలన్నా సంపాయించ వచ్చని మరికొందరు ఇలా రకరకాలుగా అతనికి సలహాలు చెప్పసాగారు.

నటనారావు విచారంగా పోతూవుండేటప్పటికి - అతన్ని ఒక వ్యక్తి ప్రక్కగా పిల్చి చెవిలో తాను ఫలానా సినిమా ప్రొడ్యూసర్ బావమరిదిని . నువ్వు సినిమాకు పనికివస్తావని తన అనుమానమని తనతో మద్రాసు రమ్మని రహస్యంగా చెప్పాడు.

అది విన్నాక నటనారావుకు నవ్వాలో, ఏడ్వాలో తెలియలేదు. అయితే అప్పటికి ఆ రెండూ వాయిదా వేసి, అతనితో బండెక్కాడు.

ఈ 'టెస్టూ'.ఆ 'టెస్టూ' అయ్యాక నట

రావు 'శెమేరా'కు 'ఫేస్' కాలేదు!

ఆ తర్వాత ..ఏవేవో...తలకాయలు వచ్చి... అతని తలను తొంగి చూశాయి అంతే అతని రొట్టె విరక్కుండానే నేతిలో పడింది! అది మంచి నెయ్యి లేక కల్తీ నెయ్యి అని నటనారావుకు అప్పట్లో తెలియలేదు.

'కొండ మీద కోతి' 'గోడ మీద పిల్లి' 'ఆంధ్రా టార్జాన్' 'పులిపిల్ల' 'దెబ్బకు వీరుడు' చిత్రాలు వరుసగా విడుదల కాసాగాయి

నటనారావు నటన అపూర్వం - అద్భుతం అన్నాయి తెలుగు పత్రికలు.

ప్రేక్షక సంఘాలన్ని వరుసగా 'ఆంధ్ర వీర' 'ముష్టి యుద్ధ ప్రవీణ' 'నట భయంకర' లాంటి బిరుదులు ప్రసాదించాయి

వర్ధమాన తారలందరూ "నటనారావు ప్రక్క తనే నటించాలి ..అప్పుడే మా జన్మ సార్థకం" న్నారు

సన్మానాలు . ఎక్కడికి వెళ్ళినా జన సందోహం డిన్నర్లు నైట్ క్లబ్బులు . ...ట్ పార్టీలు పార్టీలు ...పరాకా... ... నటనారావు తనెటు ఉన్నాడన్నదిఅతనికే తెలియదు!

అతనికారులో ఎప్పుడూ ఎవరో . ఓ తార... దా సీసాలు . వీరి' ఖాళీండా వుండసాగాయి

అతనిచుట్టూ... ప్రొడ్యూసర్లు . ప్రొడ్యూసర్ల చుట్టూ అతను.. కార్ల టైర్లలా కాలం.. జోరుగా.. తిరిగిపోయింది

ఒకరోజు 'నటనారావు' హీరోగా - సినిమా కోసం- పేషెంట్ లా నటించసాగాడు దగ్గుతా.. దగ్గుతా . 'కేర్' మంటూ పక్కాడు.

బ్రిలియంట్ పెర్ఫార్మెన్స్ ... 'ఎక్సలెంట్' "మార్వెలెస్ .. మొదలైన మాటలు డైరెక్టర్ 'కట్' అన్నాక వినిపించాయి నటనారావు మాత్రం లేవ లేదు అలో.. నటనా ప్రవేశమేమో అంటూ ఓప్పిగా అతను లేస్తాడేమోనని ఎదో మిషాలవరకూ అలాగే చూశారు - అందరూ

న ర లేవలేదు

ఆఖరిన డైరెక్టర్ దర్శించి దగ్గరకు వెళ్ళాడు, ఆ తర్వాత 'ఎక్షన్' చెప్పవలసింది తను కాదు 'డాక్టర్' అని వెంటనే స్టూడియోలో కబురు పంపించాడు డాక్టరుకోసం.

అందరూ 'డాక్టర్' ఏంచెబుతాడోనని ఆత్రంగా ఎదురుచూడసాగారు.

తను పిలిచి చెబితే శ్రద్ధకనుకోకుండా వున్న నటనారావు గురించి నలుగుర్లో చెప్పినా పని జరగ వచ్చని అప్పటికేదో 'ఇంజక్షన్' ఇస్తూ డాక్టరు అసలు విషయం చెప్పాడు 'క్యాన్సర్' అని. తొందర్లో 'ట్రీట్ మెంట్' జరగకపోతే ప్రమాదం అనికూడా కూల్'గా చెప్పాడు 'కూల్' సిగరెట్ వెలిగిస్తూ- అంతే. అందరూ ముక్కుమీద వేలు వేసుకున్నారు.

సదరు ప్రొడ్యూసరు అతను నటించిన ఫిల్మ్ అంతా తీసేసి ఇంకొకర్ని వేసుకున్నాడు ఇప్పుడు ప్రొడ్యూసర్లు అతన్ని చూడడానికి భయపడసాగారు.

నటనారావు బ్లాక్ ఎకౌంట్ చూసుకుంటే. బ్యాంకుల 'డెబిట్' చాటున ఒక వెయ్యిరూపాయలు బాలెన్సు మిణుకు మిణుకుమంటూ కనపడసాగింది.

ప్రేక్షకసంఘాలు, సినిమాపత్రికలవాళ్ళు అతని ప్రక్కకే రావడంలేదు ఓ మూడు నెలలయ్యాక జనం అతని సంగతే మరచిపోయారు

మందులు అతన్ని తినసాగాయి. అతను మందుల్ని తినసాగాడు.

ఇక ఏంతినడానికి వీలులేకపోయింది

ఎవరో దూరపు బంధువులన్నవాళ్ళు 'మనవాడెక్కడైనా మిగిల్చివుంటాడేమో . అదైనా ఎక్కుతుందేమో చూద్దామన్న ఉద్దేశ్యంతో నటనారావును వూరికి తీసుకొచ్చి ఆ వున్న శరీరాన్ని వేధించసాగారు

నటనారావుకు అంతా కలలా అనిపించింది. సినిమాలు. పార్టీలు. కథానాయికలూ... జనాభిమానం .. పేరు.. ప్రతిష్ఠ . ఇవన్ని ఎక్కడికో పోయి వుంటాయనీ ... శూన్యం సమపైలో వెదుకుతూ . అలిసిపోయి... ఒకరోజు శాశ్వత విశ్రాంతికై కన్నుమూశాడు.

ఆ తర్వాత .. ఒక రిద్దరు అప్పులవాళ్ళే తేలారు కానీ . అసలేమీ కనబడక పోయేటప్పటికి ఆ వున్న బంధువులు... లోలోపల తిట్టుకుంటూ .. పోనీ కాస్త పేరన్నా దక్కుతుందని... పేపర్లలో తమ విషయంకూడా పెద్దగా రావచ్చని . నటనారావు శవాన్ని స్మశానానికి పెద్ద వూరేగింపుతో తీసుకొచ్చి .. అక్కడ... అక్కడ ... ... ... హహ్హహ్హా... పాతేశారు .. పాతేశారు ఆగంతకుడు పిచ్చిగా నవ్వసాగాడు..

"అరెరెరె... అదేమిటిసార్ ... మీరలా నవ్వుతున్నారు. మీ నవ్వు... మిమ్మల్ని - చూస్తూ వుంటే... నాకు భయంగా వుంది. బాబోయ్... ఇంతకీ... మీరు... '

"ఓరీ... బారూ... ఇంకనన్ను గుర్తించలా... నేనేరా... డి నటనారావును.

"మధ్యలో ఆ 'డి' ఏమిటి?

"దయ్యాల నటనరావు


"అయ్యో .. బాబోయ్...మీరే...దయ్యంగారే'

"ఓరీ ... బారుగా ... మళ్ళా మదరాసువైపు వైపే . పరుగెడుతున్నావుగా..."

"అమ్మబాబోయ్.. చూసుకోలేదు ,.. మిమ్మల్ని చూసిన గాభరాలో...లేదు...లేదు...బాబోయ్... నేను మాచవరం వైపే...పరుగెడుతున్నాను."

(అప్పుడే తెల్లవారుతుండగా... విజయవాడ వీధుల్లోపడి...అలా పరుగెడుతున్న బి. ఎ. ఆర్‌ను చూసి ఆశ్చర్యపడినవారిలో నేనూ ఒకణ్ణి. డి. నటనారావుగారి కథ.. ఆస్పిరిటూ...బి,ఎ,ఆర్... పెట్ల ఎంతగా విపచేశాయంటే ... అతనుమాత్రం ఆ తర్వాతకథను వెండితెరపై చూసుకోడానికి ఇంకెప్పుడూ ప్రయత్నించలేదు!)

## సంక్రాంతి ముగ్గు



యస్. విఘ్నేశ్వరుడు, డెల్టాగన్నవరం